"అన్యాయం! అక్రమం! నేను సహించను! సహించను గాక సహించను!"

"ఏమిటి హనుమా! ఏం జరిగిందీ? ఎందుకలా చిందులు తొక్కుతున్నావ్? మళ్ళీ గుడుంబా పట్టించావా ఏం?"

"గుటుంబా లేదు పాడూలేదు. వాడు ఇంత భాత్రుద్రోహి అనుకోలేదే"

"ఎవరు గురూ!"

"వాడే అంగదా! వాడి పేరు చెప్తా లంటేనే వళ్ళుమండిపోతోంది."

"ఎవరో చెప్పకపోతే నాకెలా తెలుస్తుంది?

"వాడే ఆ భరతుడు. వట్టి దొంగ. మా రామయ్య వెర్రిబాగులవాడు! ఈ మధ్యనే ఎవరో చెప్తే విన్నాను."

"ఏమిటది? పాపం! భరతుడు మీ రామయ్య చెప్పులకు రాజ్యాభిషేకం చేశాడు. సన్యాసిగా పద్దానుగేళ్లు గడిపేశాడు. రామయ్య రాగానే అతని రాజ్యాన్ని అతనికి అప్పగించాడు. భరతుడు ఆదర్శ సోదరుడు. రాజ్యకాంక్ష లేనివాడు."

"నేనూ ముందు అలాగే అనుకున్నాను"

"అసలు ఇంతకూ నువ్వు విన్నదేమిటో చెబుదూ?

"విను! మాండవికి భరతుణ్ణి చూస్తూవుంటే వళ్ళు మండింది. రాజ్యందొరికినా అనుభవించలేని 'దద్దమ్మ' అని మనసులోనే తిట్టుకొనేది. ఒక రోజు అనేసింది,"

"ఏమని?"

"నీ తెలివి మండినట్టే ఉంది. అవ



'మిత్రవింద'

కాశం దొరికినా అనుభవించడం చేతగాని వాడివి. పైగా ఆ అవకాశం ఇచ్చిన తల్లినే నానా మాటలూ అన్నావ్; ఆ అరిగిపోయిన వెధవ పావుకోళ్లు తెచ్చి బంగారు సింహాసనం మీద పెట్టి పూజిస్తున్నావ్! ఈ సన్యాసి వేషమూ నువ్వూనూ? నా రాత! నా ఖర్మ! మా నాన్న చేతగానివాడికిచ్చి నా గొంతు కోశాడు!" రాగం తీసింది.

భరతుడు అదోలా నవ్వాడు.

"పైగా నవ్వేలావస్తుందో! సిగ్గులేకపోతేసరి!

"ఉష్! చిన్నగా! గోడలకు చెవులుంటాయ్! నేను నువ్వనుకున్నంత తెలివి తక్కువ వాణ్ణేంకాదు. చెప్పుల పేరుతో రాజ్యపాలన చేస్తుంది నేనేగా? నువ్వు మూర్ఖురాలివి. ఇంత కాలం కాపరం చేసి నన్ను అర్థంచేసుకోలేక

## ఎవడేలితేనేం?

పోయింది. నా ప్లాన్ నీకు అర్థంకాలేదు నీకేమిటి? పెద్ద పెద్ద వాళ్ళకే అర్థం కాలేదు. అమ్మచేసిన త్యాగానికి మనసు లోనే జోహార్లు అర్పించుకున్నాను. పైకి తిట్టాలి! అలా ఎందుకు తిట్టానో ఎవరికీ అర్థం కాలేదు. ఒక్క అమ్మకు తప్ప!"

"అదేమిటి?"

"రాజకీయాలు! కుటిల రాజనీతి! అధికారం! పవర్! ఊరికే దొరుకుతుం దనుకుంటున్నావా, ఎన్ని ఎత్తులు వెయ్యాలి! ఎన్ని నాటకాలు ఆడాలి! ప్రజల్లో అన్నయ్యకు చాలా పలుకుబడి ఉంది. మా పార్టీ చాలా చిన్నది. అయినా అద్భుతమైన ఎత్తువేసి రాముణ్ణి పద్నానుగేళ్లు రాజకీయాలనుంచి బహిష్క రించాం! పవర్‌లో ఉన్న వాడిని గద్దె దించడంసామాన్యమా!అందులో ప్రజల్లో వెర్రివ్యామోహం ఉన్నప్పుడు? ఇంకా మెజారిటీ అన్నయ్యకే ఉంది. ఈ సన్యాసి వేషం ఎందుకనుకున్నావ్! ప్రజల సానుభూతి సంపాదించడానికే! పబ్లిక్ సపోర్టును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. ప్రజల సపోర్టు దొరికిందా ఇక గద్దెదిగే ప్రమేయమే లేదు."

"ఇప్పుడు మహా గద్దె మీద కూర్చు న్నట్టు!" ముసి ముసిగా నవ్వుతూ దెప్పి పొడిచింది మాండవి.

"ఒక్క గద్దె మీద ... అంటే ఆ కుర్చీమీద కూర్చోలేదనే కాని...రాజ్యం చేస్తుంది నేనేగా? నా మాట పూర్తిగా విను! మనకు ప్రజల సపోర్టు దొరకలేదే అనుకో, అతని రాజ్యం అతనికి ఇచ్చేసి త్యాగధనుడనే కీర్తిని ఆచంద్ర తారా ర్కంగా సంపాదించు కుంటాను.

మాండవి భర్త తెలివితేటలకు మురిసి పోయింది. ఆ సన్యాసి వేషంలోనే ఎంతో ముద్దొచ్చాడట భార్యకు.

భరతుడు ఎంత తెలివైనవాడో చూశావా?"

"అసలు ఆ గొడవ ఇప్పుడెందుకు గుర్తొంచ్చింది నీకు ?

"నేను మర్చిపోదామన్నా వీళ్లు నన్ను మర్చిపోనిచ్చేలా ఉన్నారా? మా రామయ్య పేరుమీద ఎంత మంది కుస్తీ పట్లు పడ్తున్నారో నీకు తెలియదు. పైగా భరతుడు గొప్పవాడనీ, అతనికి ఏదో చాలా అన్యాయం జరిగిందనీ రాస్తున్నా రట! భరతుడి మనసులో ఉన్న కుళ్లు..."

"ఏమిటి హనుమా! నీక్కూడా మతి పోయిందా ఏం? రాజు భరతుడైతేనేం, రాముడైతేనేం? ఆ గద్దెమీద నిన్ను కూర్చోబెట్టినా అలాగే ప్రవర్తిస్తావ్? ఒకసారి అధికారం రుచి చూసిన వాడు, నరమాంసం రుచిచూసిన పులి లాంటి వాడు. కళ్ళముందు మనం రోజూ చూస్తున్నదేమిటి ? వింటున్నదేమిటి ? ఎన్ని ఎత్తులు ... ఎన్ని కుట్రలు ...

"ఎలక్షన్స్ దగ్గర పడ్తున్నాయిగా? అధికారంతో ఉన్న పార్టీ. నీకు సీటు ఇవ్వాలనుకుంటున్నదట!"

"నిజం? ఎక్కడ ఇస్తామంటున్నారు? అంగదుడు పక పక నవ్వాడు.

"ఎందుకు నవ్వుతున్నావ్?".

"నవ్వక ఏం చెయ్యమంటావ్? నీకు సీటు ఇవ్వాలనుకుంటున్నారని సర్దాగా అన్నానో లేదో అప్పుడే ఇంత ఉబలా టం చూపిస్తున్నావే... నిజంగానే..."

"చంపావ్ పో! ముసలాణ్ణి! నన్ను ఆటలు పట్టిస్తున్నావా ? సీటొద్దూ పాడొద్దూ! ఏదీ ఆ వీణ ఇలా అందుకో!"